**కథ**

# తిరిగిరానిది

''రండి..రండి.. మరే ఆలస్యంగా వచ్చారు..'' శేషుమాంబ గారి కోడలు నవ్వుతూ నీరజకి ఎదురెళ్ళి మరీ లోపలికి తీసుకొచ్చింది.

అప్పటివరకూ నీరజనే ఆడిపోసుకున్న వాళ్ళంతా..నవ్వుమొఖాలతో ఆమె వైపు చూశారు. అక్కడే కూర్చుని ఇదంతా గమనిస్తోన్న సరళకి నవ్వొచ్చింది. ''మనుషుల ద్వంద్వ వైఖరి ఎంత తమాషాగా వుంటుంది'' అనుకుంది కాస్త ఆశ్చర్యంగా.

నీరజ పేరుపేరునా అందరినీ పలకరించింది. సరళ పక్కన కూర్చుంటూ ఆమె వైపు చూసి పలకరింపుగా నవ్వింది. జవాబుగా తనూ నవ్వింది సరళ.

''మీరు మా ఎదురింట్లోకి కొత్తగా వచ్చినట్లున్నారు కదూ..'' మాట కలిపింది నీరజ.

''అవునండీ..వచ్చినప్పటి నుండీ చూస్తున్నాను మిమ్మల్ని పరిచయం చేసుకుందామని..'' సరళ నవ్వుతూ అంది.

''ఎదురిల్లే కదా..రావాల్సింది మా ఇంటికి..'' స్నేహపూర్వకంగా వున్నాయి ఆమె మాటలు.

సరళ ఏదో అనబోతూ..ఆగి, నవ్వి వూరుకుంది.

పక్కనే కూర్చున్న మీనాక్షి ఏదో అడగటంతో నీరజ అటు తిరిగింది. సరళ ఆమెని పరిశీలనగా చూసింది. నిరాడంబరంగా వుంది. పేరంటానికి వచ్చినట్టులేదు. సన్నని జరీ అంచున్న గులాబీ రంగు మైసూర్ సిల్కుచీర ఆమెకి మరింత అందాన్ని తెచ్చింది. అన్నింటికీ మించి ఆమెలో స్పష్టంగా కన్పిస్తున్న హుందాతనం, మాటలో-నవ్వులో ఏదో స్వచ్ఛత మరి వీళ్ళేమిటి నీరజ గురించి ఇలా మాట్లాడతారు! ఆలోచిస్తూ అందరి వైపూ చూసింది.

అందరూ ధగధగలాడే కంచి పట్టు చీరలతో..మెడ నిండా నగలతో ఆపసోపాలు పడుతూ కూర్చున్నారు. చీరలు, నగలు ప్రదర్శించడానికి ఇలాంటి పేరంటాలే కదా వారి సరైన వేదిక!

**సరళకెందుకో నీరజ మీద చాలా మంచి అభిప్రాయం ఏర్పడింది. ఆమె ప్రవర్తనలో మాట తీరులో మంచి, మర్యాదా వున్నాయి. ఈ వీధిలోని అమ్మలక్కలంత వర్ణిస్తున్న లక్షణాలు ఆమెలో ఎక్కడా తనకి కనబడలేదు. మరైతే వీళ్ళంతా చేరి ఆమెన అలా తిట్టుకోడానికి కారణమేమిటి? తెగని ఆలోచనల మధ్య, అందరితోబాటు లేచి ఇంటి దారి పట్టింది సరళ.**

నీరజని రోజూ ఏదో ఒక సందర్భంలో దూరం నుండీ చూస్తున్నా, ముఖాముఖీ కలవడం మాత్రం ఇప్పుడే! పక్కింటి శేషుమాంబగారి మనవడి బారసాల పేరంటానికి అందర్నీ పిలవడంతో..ఇక్కడో చిన్న మహిళా మండలి సమావేశం ఏర్పడింది. కాదు ..కాదు..పట్టుచీరల ప్రదర్శన జరుగుతోంది.

తనలో తనే నవ్వుకుంది సరళ. ఒకరికి తెలియకుండా ఒకరు పక్క వారి పట్టు చీరల్ని పట్టి పట్టి చూస్తుంటే...నవ్వురాదూ మరి..?

పావుగంట గడిచి గడవగానే నీరజ లేచింది. ఉయ్యాల దగ్గరకి వెళ్ళి, బాబు పక్కన తను తెచ్చిన కవరుంచింది. బాబు బుగ్గల్ని సుతారంగా నిమిరి, ముద్దు పెట్టుకుంది.

''బాబు అచ్చంగా మీ పోలికే పిన్నిగారు..'' పిల్లవాణ్ణి చూస్తూ అంది నీరజ.

శేషుమాంబగారు పొంగిపోయింది.

''అందరూ అదే అంటున్నారమ్మా నీరజా..'' సంతోషంగా అంది.

''వస్తాను పిన్నిగారూ..'' వెళ్ళబోతూ అంది నీరజ.

''అదేవిటమ్మా? ఇప్పుడేగా వచ్చావు. మరి కాస్సేపు వుండూ..అన్నట్టు పాపని తీసుకరాలేదేం..?'' నీరజకి తాంబూలం అందిస్తూ అడిగింది శేషుమాంబ.

''పాపని వాళ్ళ నాన్నగారు బయటికి తీసుకెళ్ళారు. ఇంకా వంట పని కాలేదు. మరోసారి తీరిగ్గా వస్తాం.''

నీరజ పేరుపేరునా అందరికీ చెప్పి వెళ్ళిపోయింది.

నీరజ వెళ్ళిన వైపే చూస్తూ..మూతి మూడు వంకర్లు తిప్పింది మీనాక్షి. ''బడాయి..ఇంకాస్సేపు మన దగ్గర కూర్చుంటే అరిగిపోతుంది కాబోలు..''

''అందంగా వుంటుందని పొగరు'' చేతులు తిప్పింది రాజ్యం.

''ఒక్కరోజు కూడా పట్టుమని పది నిమిషాలు మనతో మాట్లాడదు. గొప్పనుకుంటుంది కాబోలు..'' వంత పాడింది కనకం.

''అందంగా వుంటుంది. చదువుకుంది. బోలెడు పన్లు వచ్చు. ఆ మాత్రం గర్వం వుండదా ఏవిటి...''నీరజని సమర్థించింది శేషుమాంబ గారు.

సరళ మౌనంగా వింటోంది.

సరళ మౌనాన్ని మరోలా అర్థం చేసుకున్న మీనాక్షి ''మీరు కొత్తగా వచ్చారు కదా, మీకింకా ఆవిడ సంగతి తెలియదు లెండి. చాలా గొప్పదాన్ననుకుంటుంది. అన్నీ వచ్చుననుకుంటుంది. అన్నీ తెలుసుననుకుంటుంది. ఎవరితోనూ కలవదు. మాట్లాడదు. ఇదిగో..ఇప్పుడు చూశారుగా..'' అంది అక్కసుగా.

సరళకెందుకో నీరజ మీద చాలా మంచి అభిప్రాయం ఏర్పడింది. ఆమె ప్రవర్తనలో మాట తీరులో మంచి, మర్యాదా వున్నాయి. ఈ వీధిలోని అమ్మలక్కలంతా వర్ణిస్తున్న లక్షణాలు ఆమెలో ఎక్కడా తనకి కనబడలేదు. మరైతే వీళ్ళంతా చేరి ఆమెను అలా తిట్టుకోడానికి కారణమేమిటి? తెగని ఆలోచనల మధ్య, అందరితోబాటు లేచి ఇంటి దారి పట్టింది సరళ.

★★★

శేషుమాంబగారింట్లో కలిసిన దగ్గరనుండీ నీరజని ప్రత్యేకంగా గమనించడం మొదలుపెట్టింది సరళ. చూస్తున్న కొద్దీ నిగర్వి అనిపిస్తోంది. ఎప్పుడు కనబడినా పలకరింపుగా నవ్వుతుంది. చాలా యాక్టివ్‌గా వుంటుంది. పగలు బైట ఎక్కువగా కనబడదు. ఒక్కతే లోపల కూర్చుని ఏం చేస్తుందో ఏమో! ఒకసారి వాళ్ళింటికి వెళ్ళొస్తేనో? రోజూ పగలు మూడు నాలుగు గంటలసేపు ఈ వీధిలో ఆడవాళ్ళంతా ఎవరో ఒకళ్ళ ఇంట్లో సమావేశమవుతారు. తననూ పిలుస్తారు. ఒంటరిగా కూర్చుని చేసేదేముందని తనూ వాళ్లతో కలుస్తుంది. కానీ నీరజ మాత్రం ఒక్కరోజు కూడా రాదు. అలా ఆమె రానందుకు వీళ్ళంతా ఆమెను తిట్టిపొయ్యడం వింటోన్న కొద్దీ తనకే చిరాకేస్తోంది.

''అమ్మగారూ! గిన్నెలెయ్యండి..'' యాదమ్మ అరుపుతో ఆలోచనల్లోంచి బైటకొచ్చి వంటింట్లోకి నడిచింది సరళ.

యాదమ్మ గిన్నెలన్నీ తీసుకుని పెరట్లోకి వెళ్ళింది. వెనకాలే తనూ వెళ్ళి..బావి గట్టు మీద కూర్చుంది సరళ.

''యాదమ్మా! ఆ ఎదురింట్లో కూడా నువ్వే చేస్తావు కదూ!'' నెమ్మదిగా యాదమ్మ నడిగింది.

''ఏ ఎదురిల్లు అమ్మగారూ?'' గిన్నెలు జరజరా తోముతూనే అడిగింది యాదమ్మ.

''అదే..ఆ నీరజగారింట్లో..''

''నీరజమ్మ గారింట్లోనా? నానే సేస్తాను. సానామంచి తల్లి ఆయమ్మ..'' తన అభిప్రాయానికి ఒక్కరైనా ఒత్తు పలికినందుకు సంతోషించింది సరళ.

''మరి..మరి..వీళ్ళంతా..''

సరళ మాటలు పూర్తి కాకుండానే అందుకుంది యాదమ్మ.

''ఈళ్ళు అనుకునే మాటలు మీ సెవినా పడ్డాయా? నీరజమ్మ అంటే ఈ ఆడంగు లందరికీ అసూయ. అందుకే ఆళ్ళట్టా వాగుతారు. ఆయ మ్మది సానా సల్లని మనసు. ఎవ రికే కష్టం వచ్చినా సాయం సేసే దొడ్డమనసు..'' తోమిన అంట్లు లోపలికి తీసుకెళ్ళింది యాదమ్మ.




''ఒకసారి వాళ్ళింటికి వెళ్ళాలి..'' అనుకుంటూ అక్క డినుండీ లేచింది సరళ.

పెద్దపెట్టున ఏడుపులు విన బడ్డంతో మెలకువ వచ్చింది సర ళకి. లేచి టైము చూసింది.

''హమ్మో! అప్పుడే ఆరు దాటి పోయింది. ఈవేళ పనె ప్పుడు అవ్వాలి-'' అను కుంటూ తలుపులు తీసుకుని బయటికి వచ్చింది. పక్కింటి నిండా జనం. అక్కడి నుండే ఏడుపులు వినబడుతున్నాయి. సరళకి ఏం జరిగిందో అర్థం కాలేదు.

అప్పుడే గేటు తీసుకుని లోపలికి వస్తున్న యాదమ్మని అడిగింది.

''ఏమైంది యాదమ్మా?''

''శేషువాంబవమ్మగారి మగడు పోనాడట..'' చెబు తూనే చీపురు బకెట్టు తెచ్చుకో డానికి లోపలికి వెళ్ళింది యాదమ్మ.

సరళ నమ్మలేకపోయింది. రాత్రి కూడా ఆయన్ని చూసింది తను. ఇంతలోనే ఏమైందో?

''రెండ్రోజుల క్రిందటేగా నవడి బారసాల ఘనంగా జరుపుకున్నారు. పాపం.

''జరగండమ్మగారూ..'' వాకి కడగబోతూ అన్న యాదమ్మ మాటలతో తేరుకుని బ గబా లోపలికి వచ్చింది. పిల్లల్ని లేపి..త రుచేసి..వాళ్ళని స్కూలుకి, శ్రీవారిని ఆఫీసుకి పం , వెళ్ళాలి పిన్నిగా రింటికి అనుకుంటూ హడావుడి వంట మొదలుపె ట్టింది సరళ.

రెండు గంటల తర్వాత, ఇం తాళం వేసి బయ ల్దేరింది సరళ. అప్పటికే నీరజ అక వుంది. శేషుమాం బగారి పక్కన కూర్చుని, గ్లూకోజ్ టర్ కాబోలు బ్రతి మాలి కొంచెం కొంచెం తాగిస్తోంది. ప్పుడూ పిన్నిగారిం ట్లోనే తిష్టవేసే మీనాక్షి, రాజ్యం, ళ్ళ బృందమంతా అం ముట్టనట్లు దూరంగా కూర్చున్నారు.

రోజు నీరజలో ఒక అపురూపమైన వాత్సల్యాన్ని చూ ది సరళ. ఊరు నుండీ ఆవిడ కూతుళ్ళు అల్లు ్ళ, కొడుకులు కోడళ్ళూ వచ్చేదాకా...ఆవిడ పక్క వుంది నీరజ. మధ్య మధ్యలో ఇంటికెళ్ళి ఫ్లాసు లో టీ తీసుకొచ్చింది. ఎలక్ట్రాల్ కలిపి, సొమ్మసిల్లి పోయి శేషుమాంబ చేత తాగించే ప్రయత్నం చేసింది. కన్నకూ తులా ఆవిడని ఆదరించింది. ఓదార్చింది. నీరజ ఏమి నీరజ వ్యక్తిత్వమేమిటో ఆరోజు పూర్తిగా అర్థ మైం సరళకి. అప్రయత్నంగానే నీరజ మీద ఒక

**విశారద**

లాంటి ఆరాధనా భావం ఆమె మనసులో ఏర్పడింది.

★★★

''రండి'' చిరునవ్వుతో ఆహ్వానించింది నీరజ.


సరళ నవ్వుతూ లోపలికి వచ్చింది.

''కూర్చోండి'' తనూ కూర్చుంటూ అంది నీరజ.

అద్దంలా నీటుగా వున్న డ్రాయింగ్ రూము చూస్తూ ముగ్ధురాలైంది సరళ. ఎదురుగా టీపాయ్ మీద ఫ్లవర్‌వాజ్‌లో అమర్చిన పూలు తాజాగా సువా నలు వెదజల్లుతున్నాయి. పువ్వులు చాలా అందంగా ఆర్టిస్టిక్‌గా అమర్చి వున్నాయి.

సరళ పువ్వుల్నే చూడ్డం గమనించింది నీరజ.

''మా గార్డెన్‌లోని పూలే..రోజూ మారుస్తుం టాను..''



## చరిత్ర చెప్పిన గ్రహణం

ఇదేదో క్రిస్టల్ అందం అనుకుంటే పొరబాటే. ఇది బ్రహ్మాండమైన సూర్యగ్రహణ దృశ్యం. గ్రహణంలో ఈ స్థితిని 'డైమండ్ రింగ్' అంటారు. ఈ గ్రహణం 1980 ఫిబ్రవరి 16న భారతదేశంలో కనబడింది. చరిత్రకందని ప్రాచీనకాలంలో మెసపటోమియాలో సరిగ్గా ఇలాంటి సూర్యగ్రహణ సమయంలోనే లిడియన్స్ (ప్రస్తుతం టర్కీలో)కీ, మిడాస్ (ప్రస్తుతం ఇరాన్‌లో)కీ భయంకరమైన యుద్ధం ఆరంభమయ్యే క్షణాన అకస్మాత్తుగా ఆకాశంలో ఈ గ్రహణ దృశ్యం కనబడింది. దీన్ని ఓ పెద్ద అపశకునంగా భావించి ఇరు వైరి పక్షాల సైన్యాలు తక్షణం ఆయుధాల్ని దించేశాయి. అక్కడికక్కడే సంధి కుదుర్చుకున్నారు కూడా. తర్వాతి కాలంలో ఖగోళ శాస్త్రజ్ఞులు 'గ్రహణాలు నిర్ణీత సమయంలో వస్తాయి' అనే ప్రాతిపదికన లెక్కలువేసి ఈ చారిత్రక సంఘటన సరిగ్గా క్రీ.పూ 585, మే 28న జరిగిందని తేల్చి చెప్పారు.

"అందుకే అంత ఫ్రెష్షుగా వున్నాయి.." ఫ్లవర్ వాజ్ మీంచి చూపుతిప్పుకోకుండానే అంది సరళ.

"ఒక్క నిమిషం..." నీరజ లేచి లోపలికి వెళ్ళింది.

సోఫాలో సగం అల్లిన స్వెట్టర్ వుంది. "బహుశా తను వచ్చేటప్పటికి నీరజ అది అల్లుతూ వుండవచ్చు" చేతిలోకి తీసుకుని చూస్తూ అనుకుంది సరళ.

ప్లేటునిండా కారప్పూస, మైసుర్‌పాక్ తెచ్చింది నీరజ.

"తీసుకోండి.." అంది టీపాయ్‌మీద పెడుతూ.

"ఇప్పుడెందుకండి? ఇప్పుడే భోంచేసి వస్తున్నాను.." సరళ మొహమాట పడింది

"ఫర్వాలేదు. కొంచెం తీసుకోండి.." ప్లేటు తీసి సరళ చేతికందించింది.

"మీరే చేశారా?"

"అవునండీ. నేనే చేశాను. పిల్లలు స్కూలుకి వెళ్ళాక ఎవరూ అడ్డొచ్చేవాళ్ళు వుండరు కదా. అప్పుడు చేస్తాను."

"కారప్పూస చాలా బావుంది. మీకు వంటలు బాగా వచ్చనుకుంటా.."

"ఏదో..చేస్తుంటే అదే అలవాటవుతుంది.."నవ్వింది నీరజ.

"స్వెట్టర్ అల్లుతున్నారా?" స్వెట్టర్ వైపు చూస్తూ అడిగింది సరళ.

"అవునండీ. తీరిక టైములో ఇలాంటివేవో చేస్తుంటాను."

"సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం..చాలా మంచి అలవాటు." సరళ మెచ్చుకోలుగా అంది.

నీరజ నవ్వి వూరుకుంది.

"మీకు కుట్లు..అల్లికలు చాలా వచ్చని విన్నాను.." సరళ మాటల్లో తెలుసుకోవాలనే కుతూహలం తొంగిచూస్తోంది.

"చాలా కాదులెండి..ఏవో కొన్ని.."

"మీ చీర ఎంబ్రాయిడరీ చాలా బావుంది. మీరే చేశారా?" సరళ ఆసక్తిగా అడిగింది.

"అవును. ఎప్పుడో మూడేళ్ళయింది ఇది కుట్టి. ఈమధ్య కుట్టింది కాదు.." చీరవైపు చూసుకుంటూ అంది నీరజ.

"మిమ్మల్ని చూస్తుంటే..నాకిప్పుడు అర్థమవుతోంది. పగలంతా నా టైముని ఎంత వేస్ట్ చేసుకుంటున్నానో.." మనస్ఫూర్తిగా అంది సరళ.

"వేస్ట్ ఏముంది లెండి. ఎవరికి తోచింది వాళ్ళు చేస్తారు."

"అలాకాదు. కాలాన్ని ఏదోరకంగా గడపడం కాదు. సద్వినియోగం చేసుకోవడం ముఖ్యం అని మిమ్మల్ని చూస్తుంటే తెలుస్తోంది. ఈ వీధిలో ఆడవాళ్ళంతా, రోజూ ఎవరో ఒకింట్లో చేరి, గంటలు గంటలు ఎంత టైము వేస్ట్ చేస్తున్నారో వుత్త కబుర్లతో. అందులో పనికొచ్చే విషయం ఒక్కటుండదు. వాళ్ళ మీద వీళ్ళు, వీళ్ళ మీద వాళ్ళూ చెప్పుకోవడం తప్ప! ఇక మీదట నేను వాళ్ళతో చేరకుండా, మీలాగే పగలంతా ఏదో ఒకటి చేస్తాను నీరజగారూ! పొగరు, గర్వం అన్న బిరుదులు నాక్కూడా వస్తే రానివ్వండి. మీలాగే నేనూ పట్టించుకోను.." నీరజవైపు ఆరాధనగా చూస్తూ అంది సరళ.

"ఒకరి గురించి మనకెందుకు సరళా? మన పని మనం చేసుకోవాలి. మనం చేస్తున్నది మంచే అయినప్పుడు, ఎవరేమన్నా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఇరుగూ పొరుగుతో పరిచయాలు, స్నేహాలు అవసరమే కానీ, దేనికైనా లిమిట్స్ వుండాలి. ఇలా గంటలు గంటలు కబుర్లతో కాలం గడపడం నాకిష్టం వుండదు. అవసరమైనప్పుడు మనిషికి మనిషి సహాయం చేసుకోవాలి. ఆదుకోవాలి. రోజంతా ఒక చోట చేరి కబుర్లు చెప్పుకోడం కాదు, అవసరం అయినప్పుడు తోడుగా నిలబడాలి. అదే స్నేహమంటే! ఇక్కడ ఈ వీధిలో పది మంది ఆడవాళ్ళు రోజూ ఒకింట్లో చేరుతున్నారు కదా. అలాంటప్పుడు పనికొచ్చే పనులేమైనా చేస్తే బావుంటుంది. ఒకరి నుండి ఒకరు కొత్త విషయాలు తెలుసుకోవాలి. కొత్త విద్యలు నేర్చుకోవాలి. వట్టి కబుర్లతో కాలక్షేపం చేసే వాళ్ళకి కాలం విలువ తెలీదు."

"నిజమే. నేను కూడా ఈరోజు నుండీ మీ దగ్గర స్వెటర్లు, ఎంబ్రాయిడరీ నేర్చుకుంటాను. రోజుకి అరగంట చాలు. అంతకు మించి మీ టైము తినను.."

సరళ నవ్వుతూ అంది.

"నేర్చుకోవడం టైము తినడమెలా అవుతుంది. ఏం ఫర్వాలేదు. మీ ఇష్టం వచ్చినంత సేపు వుండి..నేర్చుకోండి..ఇందులో టైము వేస్టయ్యే ప్రసక్తే లేదు." స్నేహపూర్వకంగా వున్నాయి ఆమె మాటలు.

"స్వెట్టర్లు, ఎంబ్రాయిడరీ కన్నా, ముందు ఈరోజు మీ దగ్గర ఓ కొత్త విషయం నేర్చుకొన్నాను. తరిగిపోతే తిరిగి రానిది కాలమని-ఏదో ఒకటి చేస్తూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని మిమ్మల్ని చూసి తెలుసుకున్నాను.." సోఫాలోంచి లేస్తూ ఒక విధమైన సంతృప్తితో అంది సరళ.

"నేను నేర్పలేదు..మీరే నేర్చుకున్నారు" నవ్వుతూ తనూ లేచింది నీరజ.

☆

